రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఉద్యమకారులకు,పార్టీ కార్యకర్తలకే
ప్రభుత్వ పథకాలు : మంత్రి మల్లారెడ్డి

అన్నోజిగూడలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: ఉద్యమకారులకు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అయిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు కేటాయిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని శివాస్ ఫంక్షన్ హాల్ భారత్ రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనం సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులకు అండగా పార్టీ ఉంటుందని వారికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని అన్నారు. జీవో 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇస్తామని అన్నారు. ఈ నెలఖారు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పార్టీ కొరకు నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలని కోరారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా ప్రజలు బేరీజు వేసుకోవాలని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, పండించిన పంట కొనుగోలు, రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఎదైనా ఉందాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే తిప్పికొట్టాలని అన్నారు. పార్టీకి సేవలు అందించిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తామని అన్నారు. పార్టీ తిరిగి మూడోసారి అధికారం రావడానికి పార్టీ శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభివాణి, బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, బి. హరిప్రసాద్‌రావు, మోటుపల్లి పోచమ్మ, సుర్వీ రవీందర్ గౌడ్, అబ్బవతి నర్సింహా, ఎం. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్,,ఏప్రిల్ 03 ప్రభాతవార్త : అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.సోమవారం కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో రైతు వేదికలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి ముఖ్య కేంద్రాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల కడ్తాల్ 5 నాడు మండలం మద్విన్ గ్రామంలో 1 కోటి 85 లక్షలతో ముద్విన్ వాగుపై బ్రిడ్జి నిర్మాణం, పలు అభివృద్ధి పనుల కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శివసాయి రైస్‌మిల్లు ఆవరణలో ఏప్రిల్ 5న బుధవారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ముద్విన్,చరికొండ,పల్లె చెలుక తండా, ఎక్కువయిపల్లి మరిపల్లి, కోనాపూర్, కర్కల్ పహాడ్, నల్లకుంట తండా,గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. పార్టీ బలోపేతం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వికారాబాద్ గురుకుల డిగ్రీ కళశాలలో బోధన సిబ్బంది కోసం దరఖాస్తుకు ఆహ్వానం

మొయినాబాద్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో, పార్టైం ప్రతిపాధికన బోధించుటకు లెక్చరర్‌లు కావాలని దరఖాస్తు కు ఆహ్వానిస్తున్నారు, వికారాబాద్ మహిళ డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట, ఎత్బార్‌పల్లి గ్రామ రెవెన్యూలోని వికారాబాద్ మహిళ డిగ్రీ కళశాల విద్యార్దినులకు కెమిస్ట్రి, బోధన కోసం పార్ట్‌టైం కోసం మహిళ లెక్చరర్ అవసరం ఉన్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు, ఆసక్తిగలవారు, దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, దరఖాస్తు చేసుకోనే అభ్యర్దులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం ఉతీర్ణత పొంది ఉండాలన్నారు, పిఎచ్‌డి,నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు, అభ్యర్దులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 6వ తేది సాయంత్రం 4 గంటల లోపు మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట సమీపంలో ఎస్.వి విద్యాసంస్థల క్యాంపస్ లో ఉన్న కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డా.శర్మ తెలిపారు, స్క్రీనింగ్ టెస్ట్, డెమో ద్వారా నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

షాబాద్‌లో హాల్ టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

షాబాద్ మండలంలో

షాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : మొదటి రోజు షాబాద్ మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. సోమవారం మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 698మంది విద్యార్థులకు గానూ 693మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఐదుగురు విద్యార్థులు హాజరు కాలేదు. మండలంలోని తాళ్లపల్లి, షాబాద్ బాలుర, బాలికల, హోలిస్పిరిట్, గురుకుల ఉన్నత పాఠశాలల్లో ఐదు సెంటర్‌లో విద్యార్థులు పరీక్షలు రాశారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 3,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 285మంది విద్యార్థులకు గాను 284మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ కిష్టారెడ్డి తెలిపారు. ఒక్కరు మాత్రమె పరీక్షకు గైరాజరు అయినట్లు ఆయన పెర్కొన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

పూడూరు మండలంలో

పూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : పూడూరు మండలంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 619మంది విద్యార్థులు పరీక్షా రాయాల్సి ఉండగా,తెలుగు పేపర్ పరీక్షాకు ముగ్గురు విద్యార్థులు

పూడూరు మండలం చెన్‌గోముల్ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాసి బయటకి వస్తున్న విద్యార్థులు

గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి హరిశ్చంద్ర తెలిపారు. మన్నెగూడ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులకు 238మంది హాజరైనట్లు,చెన్‌గోముల్ పరీక్షా కేంద్రంలో 132మంది విద్యార్థులకు 131 మంది,పూడూరు పరీక్షా కేంద్రంలో 247 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వివరించారు.కాగా ఎంపిడిఓ ఉమాదేవి పరీక్షలు జరుగుతున్న సమయంలో మన్నెగూడ,చెన్‌గోముల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

పెద్దేముల్,మండలంలో

పెద్దేముల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: మండలంలో సోమవారం నుంచి నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతవరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలో జడ్‌పిహెచ్ఎస్ పెద్దేముల్ బాలుర, జడ్‌పిహెచ్ఎస్ పెద్దేముల్ బాలిక, జడ్‌పిహెచ్ఎస్ మంబాపూర్ పాఠశాలలను పదవ తరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పెద్దేముల్ జడ్‌పిహెచ్ఎస్ బాలురలో 217 మంది విద్యార్థులకు గాను 215 మంది హాజరు, జడ్‌పిహెచ్ఎస్ బాలికలలో 188 మందికి గాను 188 మంది హాజరు, మంబాపూర్ జడ్‌పిహెచ్ఎస్‌లో 204 మంది విద్యార్థులకు గాను 203 హాజరయ్యారు. మొత్తము 610 మంది విద్యార్థులకు గాను 607 హాజరు, 3 విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు యంఈఓ వెంకటయ్య తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బషీరాబాద్ మండలంలో

బషీరాబాద్ 3,ప్రభాతవార్త: బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు జరిగిన పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా

పెద్దేముల్‌లో బాలికల పాఠశాల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

జరిగినట్లు మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (బాలుర)లో 190 మంది విద్యార్థులకు 185 హాజరు కాగా,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (బాలికల)లో 168 మంది విద్యార్థులకు 167,తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 181 మంది విద్యార్థులకు 180 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.మండలం మొత్తానికి 539 మందికి 532 హాజరైనట్లు తెలిపారు.

ఘట్‌కేసర్ మండలంలో

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 3 నుంచి 13 వరకు పరీక్షలు జరుగనుండగా ఘట్‌కేసర్ మండలంలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇంచార్జ్ ఎంఈఓ శశిధర్ తెలిపారు. సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తెలుగు మొదటి పేపర్ పరీక్ష నిర్వహించారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, అన్నోజీగూడ జడ్పీ ఉన్నత పాఠశాల, కొర్రెముల జడ్పీఉన్నత పాఠశాల, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీచంద్ర స్కూల్, ఘట్‌కేసర్‌లోని హోలిఫెయిత్ గ్రామర్‌స్కూల్, సెయింట్ ఆంథోనీస్ స్కూల్, శివారెడ్డిగూడలోని విద్యాకిరణ్ హైస్కూల్‌లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి రోజు ఒక విద్యార్థి గైర్హాజరు కాగా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఘట్‌కేసర్ మండలంలోని 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,440 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకొని ఓఎంఆర్ షీట్ నింపే పనులు పూర్తి చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 8 పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించి తగిన బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.ఆశోక్‌రెడ్డి తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్ఓ. లింగ్యానాయక్, పాల్గొన్న అధికారులు

వికారాబాద్ కలెక్టరేట్‌లో

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 316 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి అత్యం త ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.అంతకుముందు జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 5,11,14 తేదిలలో వరసగా మహానీయులైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిబాపూలే,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉన్నందున అధికారులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు.మున్సిపల్ గ్రామపంచాయతీ గల విగ్రహాలకు రంగులు వేయాలని,పరిసరాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులందరూ పారదర్శకంగా పనిచేసే విదంగా అటెండెన్స్ యాప్‌ను అధికారులు పకడ్బంధీగా అమలు పరచడం జరుగుతుందన్నారు.అటెండెన్స్ యాప్‌తో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,జడ్పిసీఈఓ జానకి రెడ్డి,డిఆర్‌డిఓ కృష్ణన్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా జిల్లా వ్యాప్తంగ 97ధరఖాస్తులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల నుంచి వివిధ సమస్యలు, పలు విషయాలపై ధరఖాస్తులను ప్రజలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ధరఖాస్తులను, ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి వాటిని పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి అందిన ధరఖాస్తులను, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయ

ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు

నతో పాటు డిఆర్ఓ లింగ్యానాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో

చేవెళ్ల ఏప్రిల్ 3,ప్రభాతవార్త : ప్రజావాణిలో స్వీకరించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు అధికారులకు అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారినుండి పిర్యాదులను తీసుకున్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు అదికారులకు సూచించారు. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై చర్యలు తీసకుంటామన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు 70 పిర్యాదులు చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే చేవెళ్ల నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు

-బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయకర్త ఎమ్మెల్సీ రమణ

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త ఎమ్మెల్సీ రమణ

శంకర్‌పల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే చేవెళ్ల నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త, మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఎల్.రమణ తెలిపారు. సోమవారం శంకర్‌పల్లి మండలంలోని మోకిల గ్రామంలో రవీందర్‌రెడ్డి గార్డెన్‌లో బీఆర్ఎస్ సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఎనిమిది సంవత్సరాలల్లో తెలంగాణలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 75ఏళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు తెలంగాణలో జరగలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్ర రవాణశాఖ మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ దేనన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందుతున్నాయన్నారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను పథకాలను ప్రవేశపెట్టి ఆడపడుచులను ఒక అన్నల, మామల ఆదుకుంటున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి, గ్రామంలో పచ్చదనం వెల్లివిరిసేలా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ చేకూర్తి గోవిందమ్మగోపాల్‌రెడ్డి, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మారేపల్లి పాపారావు, వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, మాజీ చైర్మెన్ రాజునాయక్, శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మెన్ బద్దం శేఖర్‌రెడ్డి, మండల, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కె.గోపాల్, వి.వాసుదేవ్‌కన్నా, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జాగూడ సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు, గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, జన్వాడ, దొంతన్‌పల్లి, మహారాజ్‌పేట్, శేరిగూడ, పిల్లిగుండ్ల, ఇరుక్కుంట తండా సర్పంచులు గౌడిచర్ల లలితనరసింహ, అశ్వినిసుధాకర్, దోషాడ నరసింహారెడ్డి, సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, సంతోషిశంకర్‌నాయక్, జన్వాడ, మోకిల ఎంపీటీసీలు నాగేందర్, సబావాత్ సరితరాజినాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, యూత్ అధ్యక్షులు ఇంద్రాసేనారెడ్డి, నాయకులు చేకూర్త గోపాల్‌రెడ్డి, సాతా ప్రవీణ్‌కుమార్, మన్నే లింగంముదిరాజ్, నరసింహ్మాగౌడ్, మీర్జగూడ ఉపసర్పంచ్ శాంతికిషన్‌సింగ్, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహా, పలు గ్రామాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

హనుమాన్ విజయ యాత్రకు కట్టుదిట్టమైన భద్రత

-సైబరాబాద్ కమిషనర్ స్టీఫిన్ రవీంద్ర సూచన

చేవెళ్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : హనుమాన్ విజయ యాత్రను సందర్భంగా సైబరాబాద్ పరిధిలోని ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పందించారు.సోమవారం సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదిన నిర్వహించే హనుమాన్ జయంతి యాత్ర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫిన్ రవీంద్ర మాట్లాడుతూ ....ర్యాలీలు తీసే నిర్వహకులు ముందుగా పోలీసుల అనుమతిని తీసుకోవాలన్నారు. ర్యాలీలు నిర్వహించే పోలీస్ స్టేషన్‌ల పరిధిలో హనమాన్ ర్యాలీల నిర్వహకుల యువకులతో ముందుగా పీస్ కమిటి సమావేశాలను నిర్వహించలన్నారు. సొషల్ మిడియాలో రూమార్లు పోస్ట్ చేసే వారిపై నిఘాను ఉంచాలని, సామాజిక మాద్యమాల్లో ఎవరైనా అనవసరమైన గొడవలు సృష్టిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యత్మక ప్రాంతాలపై నిఘాను ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ డైవర్షన్‌లు, రోడ్ క్లోజర్స్‌లపై దృష్టి సారించి, లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి ఒక్క పోలీస్ తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్ర మంలో సైబరాబాద్ జాయింట్ సిపి అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సిపి నారాయణ్ నాయక్, మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, బాలానగర్ డిసిపి శ్రీనివాస రావు, మేడ్చల్ డిసిపి సందీప్, రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి,శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, ట్రాఫిక్ డిసిపి హర్షవర్ధన్, ఎస్ఓటి డిసిపి రషీద్, ఏడిసిపి లు,ఏసిపిలు, సిఐలు పాల్గొన్నారు.

సాఫీగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

- రూ.55.41కోట్ల అంచనా బడ్జెట్ ఆమోదం

- సమావేశానికి హజరైన జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల శర్మ

తాండూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: : తాండూరు మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం సోమవారం సాఫీగా కొనసాగింది. 2022-23 సంవత్సరంతో పాటు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాండూరు మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ హజరయ్యారు. ముందుగా 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 80లక్షల మిగులు అంచనా నిల్వతో బడ్జెట్‌ను ఆమోదించారు. రూ. 60.28 లక్షల ఆదాయంతో పాటు రూ.28.77లక్షల వ్యయంతో అంచనా బడ్జెట్‌ను చూపించారు. పన్నుల రూపంలో రూ.12.21కోట్లు, ఇతర ఆదాయం రూ. 11.8కోట్లు బడ్జెట్ రూపొందించారు. నాన్ ప్లాన్ గ్రాంట్లపై అంచనా ఆధాయం రూ.8.55 లక్షలు, ప్లాన్ గ్రాంట్లపై రూ. 2.10కోట్లు, ఇతర గ్రాంట్లపై రూ.25కోట్ల 80లక్షల ఆదాయంతో అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. అదేవిదంగా 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ. 59.12కోట్ల 5వేల వ్యయంతో పాటు రూ. 55.41కోట్ల 35వేల ఆదాయ అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఇందులో రూ.26.09 లక్షలను మిగులు బడ్జెట్ చూపించగా.. ఆస్తి పన్నుల రూపంలో రూ.12.94కోట్లు, నాన్ ట్యాక్సెస్ నుండి రూ.8.60కోట్లు, గ్రాంట్ల నుండి రూ. 33.07కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఇందులో గ్రీన్ బడ్జెట్ కోసం 10శాతం నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్.

పది ప్రశ్నాపత్రం లీకుపై విద్యార్థులు ఆందోళన చెందొద్దు..

-పరీక్ష ప్రారంభమయ్యాకనే సోషల్ మీడియాలో పోస్టు చేశారు..

-ఇద్దరిపై క్రిమినల్ కేసు...మరో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

-మీడియా సమావేశంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకు పై విద్యార్థులు ఆందోళన చెందవద్దని, పరీక్ష ప్రారంభమయ్యాకనే ప్రశ్నాపత్రం సోషల్ మీడియ

డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో సోమవారం ఆయన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. దాదాపు కోటి రుపాయల నిధులతో ఐదు డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయగా మంత్రి ముఖ్యఅతిధిగా విచ్చేసి రిబ్బన్‌ను కత్తిరించి యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. డయాలసిస్ యంత్రాల వినియోగంలో భాగంగా ఇటీవల 40 మంది కిడ్నీ రోగులకు విజయవంతంగా ట్రయల్‌రన్ చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐదు పడకల వార్డులో ఆరోగ్యశ్రీ, తెలుపు రేషన్ కార్డులు కల్గిఉన్న రోగులకు ఇక్కడ ఉచితంగా డయాలసిస్ చేస్తారని తెలిపారు. కిడ్నీలు చెడిపోయి ఎంతోమంది రోగులు నిత్యం హైదరాబాద్‌లోని పలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారని ఇక్కడ డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి రావడంతో ఆర్థిక ఇబ్బందులు తీరుతాయని మంత్రి పేర్కొన్నారు. డయాలసిస్ యూనిట్ కోసం ఆసుపత్రి భవనంపై ఆర్ఓ ప్లాంట్‌కు మున్సిపల్ నుంచి రూ.2.50 లక్షలు కేటాయించి పెద్దు వేయించారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆసుపత్రి సూపరిటిండెంట్ వి.కోట్యానాయక్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, ఆసుపత్రి సలహా కమిటీ సభ్యురాలు అబ్బగోని మీనా, పలువురు కౌన్సిలర్లు, సొసైటీ డైరక్టర్లు, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలి

కీసరలో 10 తరగతి విద్యార్థినులకు ఆల్ ది బెస్ట్ చెబుతున్న సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్

కీసర,ఏప్రిల్3,ప్రభాతవార్తః

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు. కీసర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదివే 10వ తరగతి విద్యార్థినులు సోమవారం కీసర సీతారామచంద్ర స్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు శుభాభివందనాలు తెలిపారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలనే తపన ఉన్నప్పుడే అవి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు ఇది తొలి మెట్టు అని సెల్ ఫోన్‌లకు ఇతర వ్యాపకాలకు మొగ్గు చూపకుండా చదువుపై ధ్యాస ఉంచాలని అన్నారు. ఎవరైనా కావాలని ఇబ్బందికర పరిస్థితి కనిసిస్తే 100 నంబరుకు డయల్ చేయాలని సూచించారు.విద్యార్థులు మానసిక వత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛా వాతావరణంలో పరీక్షలు రాయడం ద్వారా మంచి మార్కులు సాధించగలుగుతారని అన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి-ఓఆర్ఆర్ చౌరస్తాలో సోమవారం ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని మంత్రి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి అందరికి నీరు అందించారు. వేసవికాలంలో రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు, కార్మికులకు దాహార్తిని తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రంలో త్రాగునీరు అందిస్తామని మాధవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్ల దయాకర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, అంజనేయులు, అనురాధ, నాగజ్యోతి, శశికళ, జహంగీర్, మల్లేశ్, నర్సింగ్‌రావు, రవీందర్, కోఆప్షన్‌సభ్యులు అరుణ, సురేందర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ నరేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, మాజీ వార్డుసభ్యురాలు పద్మచారీ, మీనాగౌడ్, నాయకులు హరిశంకర్, మాధవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృపానిధి, విజయ్, వీరేశ్, నజీర్, సత్తిరెడ్డి, మల్లికార్జునరాజు, ప్రణయ్‌రెడ్డి, సిరాజ్, నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

నాగారం 10 వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,ఏప్రిల్3,ప్రభాతవార్తః

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు.చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు.తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తార న్నారు.మండలంలోని పలు గ్రామాల్లోని పేద,మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,10వ వార్డు కౌన్సిలర్ దివ్య దయాకర్,నాయకులు శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొనాలి : చైర్మన్

విద్యార్థులు పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్‌ను చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరీక్షలలో ఉత్సాహంగా పాల్గొనాలని,సమయపాలన పాటించాలని,సమాధానాలను రాసే క్రమంలో ప్రశ్నకు ఒకటికి రెండుసార్లు బాగా చదివి సమాధానాలు రాయాలని అన్నారు.ఉన్నత లక్ష్యాలను మదిలో నింపుకుని ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలిజాల నాగేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ సీతారామచంద్రస్వామి జాతర..బ్రహ్మోత్సవాలు

-దేవరయాంజాల్ దేవాలయంకు మహా చరిత్ర..
-పూర్వపు కట్టడాలతో భక్తులను ఆకట్టుకుంటున్న ఆలయ వైనం
-దేవాదాయ,ధర్మాదాయ శాఖ, ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

శామీర్‌పేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి జాతర మంగళవారం జరుగనుంది. మంగళవారం రాత్రికి జాతర, మరసటి రోజు బుధవారం తెల్లవారు జామున రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం జరుగనుంది. శ్రీరామనవమి నుంచి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో పూర్వం నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంకు ప్రత్యేకంగ చారిత్రాత్మకంగ గుర్తింపు ఉంది. ప్రతి ఏటా శ్రీరామనవమి నుంచి 7రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించటం జరుగుతుంది. దేవాదాయ,ధర్మాదాయ శాఖ దేవస్థానం పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు, గ్రామంలో సేవా (ప్రభా)ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించటం భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోవటం జరుగుతుంది. దీనిలో భాగంగానే మంగళవారం రాత్రికి శ్రీసీతారామచంద్రస్వామి జాతర, అర్ధరాత్రి తరువాత బుధవారం తెల్లవారు జామున రథోత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని ఆలయ చైర్మన్ పన్నాల సుధాకర్‌రెడ్డి తెలిపారు. జాతర, రథోత్సవం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొననున్నందున ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను సిద్దం చేసినట్లు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోవాలని కోరారు. దేవరయాంజాల్‌లో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంకు ప్రత్యేక చరిత్ర కల్గి ఉంది. వందలాది ఏళ్ల కింద పూర్వం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంను నిర్మించటం పూర్వపు కట్టడాలు అందరిని భక్తులను ఆకట్టుకోవటం జరుగుతుంది. ఆలయ ప్రాంగణంలోనే పూర్వపు కట్టడాలతో కోనేరు ఉండి భక్తులను ఆకట్టుకుంటుంది. ప్రతి ఏటా శ్రీరామనవమి శ్రీసీతారాముల కల్యాణోత్సవం, మరుసటి రోజున పట్టాభిషేకం, ప్రతి రోజు సేవా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆలయంలో శ్రీమదఖలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీసీతారామచంద్రస్వామి వారు వేంచేసి యున్న భగవత్ రామానుజాచార్యులు పూర్వం ప్రతిష్టించిన అతి పురాతనమైన, దర్శించదగ్గ మహిమానిత్వమైన నాగబంధనం శ్రీచక్రం, సాలగ్రామ విగ్రహములు కల్గిన భక్తుల కోరికలు తీర్చుతున్న చతుర్భుజంలతో కూడిన విజయరాముడుగా గుర్తిస్తూ ఉన్నారు. పండిత ఆళ్వార్లు కలిగిన భద్రాచలం దేవస్థానం మాదిరిగా శ్రీరామపట్టాభిషేకం నిర్వహించు శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో లోకకల్యాణార్థమై స్వామి వారి బ్రహ్మోత్సవాలు అతి బ్రహ్మాండంగ నిర్వహించటం జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారి సమక్షంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ పన్నాల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ ధర్మకర్తలు దూసరి మహేశ్‌గౌడ్, ఆకుల సత్యప్రభు ముదిరాజ్, మోటె కృష్ణ, బక్కొళ్ల రాణి, కోనేరు సరితల నేతృత్వంలో బ్రహ్మోత్సవాలు శ్రీరామనవమి నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నెల 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగ ఆలయంలో ఆలయ పూజారి కందాళ్ల సీతారామాచార్యులు (రాము) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగ వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావు గౌడ్, బి.యాదమ్మనర్సింగ్, కె.నర్సింగ్‌రావులు పాల్గొనటం జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాలలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ మాజీ చైర్మన్‌లు, మాజీ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, పలువురు నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొననున్నారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆ బృందం ప్రతినిధులు మంగళవారం రాత్రి జాతర, అదే అర్ధరాత్రి దాటాక రథోత్సవం సందర్భంగ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొననున్నందున భక్తులకు పులిహోరా పంపిణీ, త్రాగునీరు కూడ అందించటం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్ తెలిపారు. దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగ జరుగుతున్నాయి.

.దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగ ఆలయం ముస్తాబు అయిన దృశ్యం

మనందరికీ దేవుడు కెసిఆర్ : మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: మనందరికీ కేసీఆరే దేవుడని ఆయన ఆదేశాలు అందరం పాటించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం కొర్రెముల పంచాయతీ పరిధిలోని చెర్కు బాలయ్య గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా వ్యాధి కారణంగా రెండేళ్ల పాటు అభివృద్ధి పనులు అంతంత మాత్రమే జరిగాయని ఇప్పడిప్పుడే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి సీఎం పదవి చేపట్టి హాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు.నియోజకవర్గ ఇంఛార్జీ ఎమ్మెల్సీ రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు మద్దతు పలుకాలని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్ననన్ని పథకాలు దేశంలో ఎక్కడ లేవని అన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంకెప్పుడు పంపిణీ చేస్తారు: బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి

మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంకెప్పుడు లబ్దిదారులకు పంపిణీ చేస్తారని సమావేశంలో అన్నారు. నగర శివారులో నగరవాసుల కొరకు నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానికులకు పదిశాతం ఇస్తామని గతంలో హామీ ఇచ్చియున్నారని అది నేరవేర్చాలని అన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళ సమావేశాలను ప్రతి రెండు నెలలకొకమారు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వంలోని పెద్దలు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకున్న వారు జీవో 59 ప్రకారం దరఖాస్తు చేసుకుంటే ఎప్పటికి

కొర్రెముల చెర్కుబాలయ్య గార్డెన్‌లో జరిగిన ఘట్‌కేసర్ రూరల్ మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

ఇబ్బంది ఉండదని బాధితులు ఆ దీశగ ఆలోచన చేయాలని సూచించారు. ప్రతి పక్ష పార్టీలు ప్రభుత్వం చేసే విధానాలను విమర్శించడం సర్వసాధారణమేనని వాటిని సద్వివిమర్శగా స్వీకరిస్తూ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన వాటిని అందించాలని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో పార్టీ టిక్కెట్టు ఎవరికిచ్చినా గులాబీ జెండాను ఏగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభివాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పార్టీ నాయకులు మెరుగు నరేశ్, కందుల కుమార్ ముదిరాజ్, బైరు రాములు గౌడ్, డొంకెని భిక్షపతి గౌడ్, చింతకింది వేణుగోపాల్, బట్టే శంకర్, బొడ్డు నాగార్జున, ఎరుకల దుర్గారాజు గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదరంగంలో రాణిస్తున్న విద్యార్థులు...



చదరంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షాద్‌నగర్ చిన్నారులు.

షాద్‌నగర్, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా అండర్ 17 చెస్ టోర్నమెంట్ విభాగంలో షాద్‌నగర్ చెస్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి సర్టిఫికెట్లు, బహుమతులు సాధించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన జిల్లా అండర్ 17 చెస్ టోర్నమెంట్‌లో షాద్‌నగర్ చెస్ అకాడమీ మాస్టర్ జగన్ ఆధ్వర్యంలో పలువురు చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెస్ మాస్టర్ జగన్ మాట్లాడుతూ... చెస్ క్రీడ విద్యార్థుల్లో చురుకుతనం పెంపొందిస్తుందని, మెదడు పదునై జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. చెస్ క్రీడ వల్ల చదువుల్లో సహితం విశేషంగా రాణించడం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను మాస్టర్ జగన్ అభినందించారు.

పాల ధరల పెంపు

యాచారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : నల్లగొండ - రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ పాడి రైతులను ఆదుకునేందుకు గాను పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 1వ తేదీన జరిగిన 169వ బోర్డు సమావేశంలో గేదె పాలు(కిలో వెన్నకు) రూ. 756 నుండి రూఊ. 856 కు ఆవు పాలు(కిలో ఘన పదార్థాలకు) రూ. 313 నుండి రూ. 353కు పెంచడానికి యూనియన్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, పాలకవర్గం నిర్ణయించారు. అదే విధంగా గేదె పాలు(6 శాతం వెన్నకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 45 ధరను రూ. 51కు, ఆవు పాలు(3శాతం వెన్నకు ప్రస్తుతం చెల్లిస్తున్న లీటర్‌కు రూ. 35.70 నుండి రూ. 40. 25లకు పెంచినట్లు తెలిపారు. అదే విధంగా అధిక మొత్తంలో పాలు పోసే రైతులను ప్రోత్సహించేందుకు గాను ప్రస్తుత ధరకు అధనంగా ఇన్సెంటివ్ రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు. రోజుకు 25 లీటర్ల నుండి 49 లీటర్ల వరకు పోసిన వారికి రూ. 2 చొప్పున, 50 లీటర్లు అంత కంటే ఎక్కువ పోసిన వారికి రూ. 3 చొప్పున అందించనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన పాలు ఉత్పత్తి చేసి ప్రలోభాలకు లొంగకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

చింతపట్లలో ఘనంగా కోటగట్టు శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం

శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవ దృశ్య o

యాచారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో సోమవారం కోటగట్టు శ్రీ సీతారామ చంద్రస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రామంలో కోటగట్టు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని దాదాపు నాలుగు రోజుల పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తుల సహాయంతో జరుపుతామని తెలిపారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ రథోత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వార్లకు పూజలందించారన్నారు. పెద్దతేరును పురస్కరించుకుని వచ్చే భక్తులందరికీ అన్నదానాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

యాచారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో గల గాడిదల బోళ్ల దగ్గర సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ బండమీది కృష్ణ మాదిగ, ఉపసర్పంచ్ మేకల యాదగిరిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయం పూట పనులు చేసుకుని ఇంటికి వెళ్లాలన్నారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీలు నష్టపోకుండా పనికి తగిన వేతనాలు ఇవ్వాలని ఈజీఎస్ సిబ్బందికి తెలియజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి....

షాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని షాబాద్ ఇన్స్పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ తెలిపారు. సోమవారం షాబాద్‌లో కీ.శే.దండు వెంకటేశంగుప్త జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వ్యాపారవేత్త దండు రాహుల్‌గుప్తా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సైలు సత్యం, మహేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సేవాకార్యక్రమాలు చేయాలన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత అయిన సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఆశోక్, మాజిద్ తదితరులు ఉన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ.8లక్షల విరాళం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

శంకర్‌పల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి పటాన్‌చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుమారుడు తోటి అభిషేక్‌గౌడ్ రూ.8లక్షలను దేవాలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ.... అయ్యప్ప దేవాలయానికి విరాళాన్ని అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దండు మోహన్, మిర్యాల శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, జంగయ్య, జూలకంటి పాండురంగారెడ్డి, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, సతీష్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయండి

విద్యార్థులతో మాట్లాడుతున్న గౌడివర్ల వెంకటేష్

శంకర్‌పల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

జన్వాడ గ్రామం నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచిస్తున్న జన్వాడ గ్రామవార్డు సభ్యులు, మండల కార్యదర్శి గౌడివర్ల వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు వ్రాయడం ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు ఇబ్బందికరమే అయినప్పటికి గ్రామంలో పరీక్ష కేంద్రం ఉంటే చాలా బాగుండేదని రాబోయే పరిస్థితుల్లో అందుకు మొదటి నుండే ప్రయత్నం చేస్తామన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణంలో పిల్లలు పరీక్షలు రాయడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పిల్లలను ఎటువంటి మానసిక ఒత్తిడులకు గురి చేయోద్దన్నారు. విద్యార్థులు మీరు వ్యక్తిగతతో పాటు గ్రామ పరిస్థితులను స్థితిగతులను ఒకటికి రెండు సార్లు గమనించ

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

తలకొండపల్లి ఏప్రిల్3,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం మండలానికి మంజూరై న కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు జరుపుతుందన్నారు. పార్టీలకతీతంగా అన్ని పథకాలను అధికారులందరికీ నేరుగా అందజే స్తున్న ప్రభుత్వం కేవలం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని ఆయన కొనియాడారు.మండలానికి మంజూరైన 61 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ము జీబుర్ రహమాన్,ఆమనగల్ సిఐ ఉపేందర్,సర్పంచ్‌లు లలిత జ్యోత య్య,రమేష్ యాదవ్ ,రఘుపతి,రెవెన్యూ సిబ్బంది నాయకులు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల చంద్రశేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకు లు విజయ్ కుమార్,రమేష్ నాయక్,వెంకటయ్య,రమేష్, కృష్ణయ్య, బాల కుమార్,ఎస్సై వెంకటేష్,సజ్జు భాష,తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ వార్డు సభ్యుడి ఔదార్యం

-పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ

పారిశుధ్య సిబ్బందికి దుస్తులు వంపిణీ చేస్తున్న వార్డు సభ్యుడు కల్వకోటు శేఖర్ గౌడ్

నందిగామ ఏప్రిల్ 3,ప్రభాతవార్త : నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కల్వకోలు శేఖర్ గౌడ్ తన మాతృమూర్తి కల్వకోలు సత్తమ్మ జ్ఞాపకార్థం సోమవారం రంగాపూర్ గ్రామపంచాయతీ చాకలిధని గుట్ట తండా పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.మానవసేవయే మాధవ సేవగా ఎంచుకొని నిరుపేదలకు దుస్తులు అందజేయడం పట్ల వార్డు సభ్యుడు కల్వకోలు శేఖర్ గౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు.మంచికి మారుపే రైన సత్తమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చెకూరాలని ఆకాంక్షించారు.

ఆత్మీయ సమ్మేళనానికి యూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో తరలిన కార్యకర్తలు

శంషాబాద్ ఏప్రిల్3,ప్రభాతవార్త : పెద్దషాపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నందిగామ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.మల్కారం గ్రామ నుండి శంషాబాద్ మీదు గా కొనసాగిన ర్యాలీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముందు ఆకర్షణీయంగా నిలిచింది.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి, జట్పిటిసి నీరటి తన్వీరాజు,మల్కారం సర్పంచ్ మాధవి యాదగిరి రెడ్డి,మల్కారం సింగిల్ విండో డైరెక్టర్ కాసుల బాలరాజు గౌడ్,మండల యూత్ ఉపాధ్యక్షుడు దేవేందర్,ప్రధాన కార్యదర్శి బోమ్మ సుధాకర్ ,తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ జిందాబాద్ ప్రకాష్ గౌడ్,నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

6న శంషాబాద్‌లో భారీ హనుమాన్ శోభాయాత్ర

శంషాబాద్ ఏప్రిల్3,ప్రభాతవార్త :

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం శంషాబాద్ పట్టణంలో పెద్దఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు విహెచ్ నాయకుడు బాబు రమేష్ తెలిపారు.శంషాబాద్ పాత పట్టణం లోని శివ హనుమాన్ తుల్జా భవాన్ని దేవాలయం జెండా చౌరస్తా నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.ఉదయం 9 : 30 గంటలకు వరకు హిందూ బంధువులందరూ అక్కడికి చేరుకొని శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఐక్యత సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, ఏప్రిల్03, ప్రభాతవార్త: కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్దదిక్కు విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడంతో ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్న ఓ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ అండగా నిలిచింది. రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మరోసారి తమ ఔదార్యాన్ని చాటింది. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన గంగాపురం సంజీవ విద్యుత్ శాఖలో పనిచేస్తూ తమ కుటుంబాన్ని పోషించేవాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా నాల్గు సంవత్సరాల క్రితం సంజీవ విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ స్థంభం ఎక్కి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు క్రింద పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన మంచానికే పరిమితం కావడంతో ఆకుటుంబం ఒక్కసారిగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నది. దీంతో విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పోలెపల్లి గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాన్ని కలుసుకుని వారు ఎదుర్కుంటున్న ఇబ్బందులను తెలుసుకుని చలిం చిపోయారు. ఉపాధి చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేయాలని బాధి త కుటుంబం అభ్యర్థించగా, ఐక్యత ఫౌండేషన్ తరపున సుంకిరెడ్డి రూ. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. గ్రామ సర్పంచ్ బల్‌రామ్, ఎంపిటీసీ దోనాదుల కుమార్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, అభినవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి 3లక్షల విరాళం

అసంపూర్తిగా మిగిలిపోయిన నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ భవనాన్ని పూర్తి చేసేందుకు ఐక్యత ఫౌండేషన్ చేయూతనందించింది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆదేశానుసారం మొదటి విడత క్రింత సోమవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్ర సాద్‌రెడ్డి రూ. లక్ష విరాళాన్ని నాయిబ్రాహ్మణ సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈసంధర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగానే ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నదన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెరికేటి యాదయ్య, కోటి, శేఖర్, నగేశ్, రాంచంద్రయ్య, రవి, మేడిగడ్డ ఉపసర్పంచ్ మల్లేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలే నా బలగం

-సిఎం కెసిఆర్‌తోనే సుపరిపాలన
-మామిడిపల్లీ ఆత్మీయ సమ్మెళనంలో ఎమ్మెల్యే

ఆత్మీయ సమ్మెళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నందిగామ ఏప్రిల్3,ప్రభాతవార్త :

బీఆర్ఎస్ కార్యకర్తలు నా ఆశ శ్వాస బలమని,షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలు నా బలగమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.సోమవారం నందిగామ మండలం మామిడిపల్లీ గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి ఆత్మీయ సమ్మెళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....సామాన్య ప్రజలకు మరింత చెరువై వారి సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మీ య సమ్మెళనాలకు అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. తెగించి కోట్లాడి తెచ్చుక న్న తెలంగాణను ముఖ్యమంత్రి కెసిఆర్ పాలిస్తేనే ప్రజలందరికి శ్రీరామరక్షగా ఉంటుందని,ఏ పార్టీకి అప్పగించిన కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందని చెప్పారు.దేశంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎదుగుతుందన్నారు.కెసిఆర్ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు ప్రజలు బీఆర్ఎస్‌తో కలిసి పని చేయడానికి ముందుకు వస్తున్నారన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు.దేశాన్ని సిబిఐ,ఈడి,ఐటి సంస్థలకు అప్పగిం చారని,కేంద్రంలో మోడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టినందుకే ఈడీతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎ స్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆత్మీయ సమ్మెళనానికి ఆపూర్వ స్పందన

షాద్‌నగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చడం కోసం అహోర్నిశలు శ్రమిస్తున్న జన హృదయనేత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిస్తే మంత్రి కావడం ఖాయమని అందుకు అందరం సైనికులా పని చెద్దామని జడ్పిచైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక ,మాజీ ఎంపిపి ఎం.శివశం కర్ గౌడ్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులా రెడ్డి,షాద్‌నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డిలు కార్య కర్తలకు దిశానిర్దేశం చేశారు.పని చేసే నాయకుడు అంజన్న మంత్రి అయితే నియోజకవర్గంలోని ప్రజల జీవనరేఖలు పూర్తిగా మారుతాయన్నారు .మామిడిపల్లీ లో జరిగిన ఆత్మీయ సమ్మెళనానికి నందిగామ మండల పరిసర ప్రాంతాల నుండి కనివిని ఎరుగని రీతిలో కార్యకర్తలు,పార్టీ శ్రేణులు తరలిరావడంతో సమ్మెళనానికి అపూర్వ స్పందన లభించింది.ఎమ్మెల్యే తనయుడు కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్ సామాన్య కార్యకర్తగానే జనం మధ్యలో కూర్చోని సమ్మెళననానికి వన్నె తెచ్చి సమావేశం విజయవంతం కావడానికి తోడ్పాటునందించారు. ఈ కార్యక్రమం లో స్త్రీ శిశు సంక్షేమ రీజనలీ అర్గనైజర్ గడ్డం రాజలక్ష్మి,మేకం రాజు,నందిగామ సింగిల్ విండో చైర్మన్ రాజ్‌గోపాల్ ,చెగూరు చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ విఠల్, సర్పంచ్‌లు గడ్డం కవితా శ్రీనివాస్,వానరాసి ఎల్లమ్మ,ఎనుగొండ రమేష్ గౌడ్,జెట్ట కుమార్ ,బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,ఎం సంతోష,జెట్టావత్,రాజు నాయక్, ఎంపిటిసి రామావత్ రాజు నాయక్ కాట్న లత,సర్పంచ్ గొవింద్ అశోక్ ,చంద్రా రెడ్డి,నాయకులు గోపాల్ రెడ్డి,శరత్,సుదర్శన్,శ్రీనివాస్,బుగ్గ నర్సింహ్మ,కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

వివక్షత ఏ రూపంలో ఉన్న పోరాడాల్సిందే

-అంతర్జాతీయ మానవ హక్కుల కన్వీనర్ పాల్ దివాకర్

తలకొండపల్లి ఏప్రిల్3,ప్రభాతవార్త :

ప్రపంచంలోని అనేక దేశాల్లో కొంతమంది వివక్షతకు గురువుతన్నారని వారి హక్కు ల కోసం పోరాడవలసిన అవసరం ఉందని అంతర్జాతీయ మానవ హక్కుల ఫోరం కన్వీనర్ పాల్ దివాకర్ అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోని సంఘయపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ....కుల వివక్షత వర్ణ వివక్షత అనేది కేవలం ఇండియాలోనే లేదని అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం లాటిన్ అమెరికా,బ్రెజిల్,జపాన్ ,సౌత్ ఆఫ్రికా ,నేపాల్, తదితర దేశాల్లో సైతం కొంతమంది ప్రజలు వివక్షతకు గురువుతున్నారాన్నరు.గత 40 సంవత్సరాలుగా ఇండియాతో పాటు అనేక దేశాల్లో తిరిగి వివక్షతకు గురి అవుతున్న ప్రజల కోసం ఒక వేదిక ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పనిచేస్తు న్నామన్నారు.అగ్రవర్ణాలలోని పేదలు కూడా అణవేచితకు గురవుతున్నారని ఈ సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు.అమెరికాలో మా కార్యాలయం ఉందని గత కొంతకాలంగా అణచివేత అవమానాల గురవుతున్న ప్రజల కోసం పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకోచ్చారు.

తలకొండపల్లి సర్పంచ్‌ను అభినందించిన పాల్ దివాకర్

తలకొండపల్లి సర్పంచ్ పెరుమల్ల లలిత జ్యోతయ్యను ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల ఫోరం కన్వీనర్ పాల్ దివాకర్ అభినందించారు.గ్రామపంచాయతీ కార్యాలయానికి కేంద్రంలో గ్రామ ప్రజలందరినీ ఒప్పించి పంచాయతీ కార్యాల యానికి అంబేద్కర్ గ్రామపంచాయతీ కార్యాలయం పేరు పెట్టడం అభినంద

సమావేశంలో మాట్లాడుతున్న పాల్ దివాకర్

నీయమని భవిష్యత్తులో మరింత మంది ఈ విధంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.అనంతరం రాజ్యాంగ పరిరక్షణ చైతననయ సదస్సుల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి బినామీర్ ,దళిత బహుజన శ్రామిక యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్య దర్శి జోగు రమేష్ ,దళిత బహుజన శ్రామిక యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు ఆనంద్,కార్యదర్శి నరసింహా,ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చిట్టిబాబు,స్థానిక స ర్పంచ్ పెరుమల్ల లలిత జ్యోతయ్య,డిబిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కొమ్ము తిరుపతి, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి,రఘురాములు,దళిత సంఘం జిల్లా నాయకుడు దేవిడ్, అంబేద్కర్ పూలే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్,సింగల్ విండో డైరెక్టర్ నూకం శేఖర్,నాయకులు జోగు రామచంద్రయ్య, నరసింహా, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సురంగల్ గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

మొయినాబాద్, ఏప్రిల్3, ప్రభాతవార్త : తెలంగాణ సాంప్రదాయంగా, కుటుంబ కథ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమా తెలుగు రాష్ట్రల్లో అందరిని అకర్షిస్తుంది, ఆదివారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో గుమ్మాల సీతా రాంరెడ్డి, బ్యాగరి రాజు ఇద్దరు కలిసి యువ సైన్యంలో ఆధ్వర్యంలో గ్రామంలోని మైసమ్మ టెంపుల్ వద్ద ఊరులో బలగం సినిమాను ప్రదర్శించారు, ఊరు, ఊరంతా కలసి సినిమాను వీక్షించి కన్నీరు పెట్టుకున్నారు, బందు,బలగం ఒక్కప్పుడు ఎలా ఉండేదో గూర్తుచేసుకున్నారు, అన్నదమ్ములు, అక్కా,చెల్లలు, ఎలా కలిసుండాలో ఈ సినిమా గత పాత రోజులను గుర్తుచేసుకున్నారు, సినిమాచూసి కన్నీరు కార్చని మనిషిలేడు, ఈ సందర్భంగా గుమ్మాల సీతారాంరెడ్డి, భ్యాగరి రాజు మాట్లాడుతూ ..ఇలాంటి కుటుంబ కథ చిత్రాలు, ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం మని గుర్తించి, మా గ్రామంలో ప్రదర్శించామని అన్నారు, మంచి స్పందన లభించిం దని, గ్రామస్థులంతా చూసి వారిబందు, బలగాన్ని గుర్తుచేసుకున్నారన్నారు, మండ లంలోని శ్రీరామ్‌నగర్, నక్కలపల్లి, మరికొన్న గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శిం చారు, ఇలాంటి కుటుంబ కథ చిత్రాలు ఇంకా రావాలని, అంటున్నారు,

సర్పంచ్ వసుందరమ్మకు అరుదైన గౌరవం

కొత్తూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కారం వచ్చిన సందర్భంగా బహుజన సాహిత్య అకాడమి అవా ర్డును అందజేశారు. ఈసందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.... పెంజర్ల సర్పంచ్ మామిడి వసుంధరమ్మ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా తన సొంత నిధులు ఖర్చు పెట్టి గ్రామాభివృద్ధికి తన తోడ్పాటు అందించారన్నారు. స్మశా న వాటికకు సీసీ రోడ్డు, హైస్కూల్‌కు వాటర్ పిల్టర్, సీసీ కెమెరాలు, విద్యార్థుల కోసం టీవీ, సౌకర్యం గ్రామంలో చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ గ్రామంలో అవస రమైన చోట కరెంట్ స్తంబాలు, కరోనా సమయంలో సర్పంచ్ చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజా గాయకురాలు విమలక్క బహు జన జాతీయ అకాడమీ రాష్ట్ర ఎంఎం గౌతమ్, ఆ ంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిస్సా అధ్యక్షులు, కవులు, కళాకారులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల సమక్షంలో సర్పంచ్ ఈ అవార్డును అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న సర్పంచ్ వసుందరమ్మ

రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం : కాంగ్రెస్

కందుకూరు మండల కాంగ్రెస్ యువజనవిబాగం ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్‌మీట్

కందుకూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది నా యకత్వంలోని బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తు ప్ర జా స్వామ్యాన్ని కూనీ చేస్తుందని కాంగ్రేస్ నాయకులు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ యండి అఫ్జల్‌బేగ్ విమర్శించారు. సోమవారం కందుకూరు మండలంలో మండల యువజనవిబాగం ఆధ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... అదాని కుంబకోణాలపైన పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తే వాటికి సమాదానం చెప్పలేని పాల కులు ప్రజల దృష్టిని మళ్లించడానికి రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేయడం ఇబ్బందులకు గురిచేయడం ప్రజా స్వామ్యానికి చీకటిరోజన్నారు. విపక్షాల గొంతుక నొక్కినంత మాత్రాన అన్యాయాలు న్యాయం కావని అబద్దా లు నిజాలు కావని గుర్తుచేశారు. నరేంద్రమోది ప్రజలకు ఇచ్చిన హమీలను తుంగలో తొక్కారని ప్రజల ముందుకు వెల్లే మొఖం లేదని అందుకే ఈ విధానా లను అవలంబిస్తున్నారని అయినా ప్రజలను మళ్లీ మోసం చేయలేని గుర్తిం చాలన్నారు. ఆర్థిక నేరగాల్లను వెనకేసుకువస్తున్న ప్రధిని మోదిని ప్రజలు క్షమిం చరని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు గుడ్రసుదాకర్‌రెడ్డి, అంజి రెడ్డి, శ్రీదర్, శ్రీశైలం, బాబు, యండి ఖాజామోయినుద్దీన్, అశోక్, రాములు, నర్సింహ్మ, సోహెల్‌బేగ్, కమాల్, నేనావత్ రాములు, దేవేందర్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

డబులు బెడ్ రూం ఇళ్లకు దరఖాస్తుల గడువు

కొడంగల్ రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త) ఃడబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం గత వారం రోజులుగా ప్రజలు మొత్తం 1246 దరఖాస్తులు అందించినట్లు తహ సీల్దార్ బుచ్చయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్ర తి ష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ప్రజలు అందించిన దరఖా స్తులను మంగళవారం నుంచి పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటి, రెవె న్యూ అధికారులు బృందాలుగా ఏర్పడి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

బిజెవైఎం ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

తలకొండపల్లి ఏప్రిల్3, ప్రభాతవార్త : బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీ నర్ పద్మ అనిల్ ముదిరాజ్ పిలుపు మేరకు సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో బిజెవైఎం మండల శాఖ అధ్యక్షుడు ఈసారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టిఎస్పిఎస్సీ విద్యార్థులకు న్యాయం చేయాలని నష్టపోయిన ఒక్కొక్క విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని మరియు పేపర్ లీక్ పూర్తి బాధ్యత వహించి మంత్రి కెటిఆర్ వెంబడే రాజీనామా చేయాలని పలువురు బిజెవైఎం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాంత కుమా రి,యాదయ్య,నాయకులు శ్రీశైలం యాదవ్,బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్,యువ మోర్చా ఉపాధ్యక్షుడు నాగరాజు,ప్రధాన కార్య దర్శి బాలకృష్ణ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి నాయకులు

తలకొండపల్లి ఏప్రిల్3,ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను బిజెపి నాయకులు అడ్డు కుంటున్నారని జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజఫర్ రెహమాన్ ,తలకొం డపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. సోమ వారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...పేపర్ లీక్ విషయంలో ఒకరిద్దరు చేసిన తప్పులకు మంత్రి కెటిఆర్‌పై నిందాలు మోపుతున్నారని వారు దుయ్యబట్టారు. గ్రూ ప్ వన్ పేపర్‌ను రద్దు చేసి నిరుద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగ కుండా మళ్లీ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుది ట్టంగా పనిచేస్తుందన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు లేనప్పటికి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పథకా లను చూసి ఓర్వలేకనే ప్రభుత్వాన్ని అబ్బాస్ పాలు చేసేందుకు ప్రయత్ని స్తున్నారన్నారు.అభివృద్ధిని అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హైమావతి రమేష్, జయమ్మ వెంకటయ్య,బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, యాదయ్య,బాల కుమార్,సజ్జుభాష,హరిమోహన్ రెడ్డి,కృష్ణయ్య, సత్త య్య,అశోక్,స్వామి,మల్లేష్,తదితరులు ఉన్నారు.

పరిపాలన అధ్వానంగా మారింది

విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 03,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలన పూర్తిగా అద్వానంగ మారిం దని బిజెపి రాష్ట్ర నాయకులు మిథున్‌రెడ్డి, అందె బాబయ్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ భవనంలో మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య ఆధ్వర్యంలో పార్టీ సినియర్ నాయకులు, శక్తి కేంత్ర ఇంచార్జీ, బుత్ అధ్యక్షులతో సమావే శాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మిగులు రాష్ట్రా న్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు అవినీతి పెరిగి పోతుందని వారు పెర్కోన్నారు. అనంతరం బిజిపి అసెం బ్లి కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ విజయ్‌కుమార్‌ను శాలువాలతో సన్మాణిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివరాజ్, కమ్మరి భూపాల చారి, మనోహర్‌రెడ్డి, కోనేరు శ్రీనివాస్, కృష్ణయ్య, రాజు, నర్సింహులు, ప్రభు, చంద్రమౌళి, రవిందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, భీమయ్య, మహెష్, రామ్‌లక్ష్మన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పేదలకు వరం

-చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి

దామరిగిద్దలో కంటి వెలుగును ప్రారంభించిన చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి,సర్పంచ్ వెంకటేశంగుప్తా

చేవెళ్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరమని, ప్రతి ఇక్కరు కంటి వెలుగులో ఉచితంగా చికిత్సలు చేసుకోవాలని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా అద్వర్యంలో కంటి వెలుగు పథకంను ప్రారంబించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఉచితంగా పెదలకు కంటి పరిక్షలను చేసి కంటి అద్దాలను అందజేస్తుందన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా కంటి పరీక్షలను చేసుకోవాలన్నారు. పరీక్షలు చేసిన తవారుత అవసరమైతే కంటి అద్దాలు, మందులను ప్రభుత్వం అందజే స్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఇంటికి వచ్చి పరీక్షలు చేయ డం అదృష్టంగా బావించాలన్నారు.కంటి వెలుగును సద్దినియోగం చేసు కుని లబ్దిపోందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

కంటివెలుగుతో దృష్టిలోపాలకు పరిష్కారం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: కంటివెలుగు శిభిరాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిభిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా టాబ్-1, టాబ్-2 పనిత

రైతులకు ఒకేసారి రెండులక్షల రుణమాఫీ

-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్

ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు.

బొంరాస్‌పేట్,ఏప్రిల్2,ప్రభాతవార్త ఃి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో "హత్ సే హత్ జోడో" కార్యక్రమాన్ని సోమవారం నాడు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్,మాజీ మండల అధ్యక్షులు జయకృష్ణ బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఒకేసారి 2లక్షల వ్యవసాయ లోన్ల మాఫీ,నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రూపాయల ఆర్థికసహాయం,5వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకలను అమలు చేస్తుందని గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో,గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హమీల అమలు గురించి కూడా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములు గౌడ్, రాజేష్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్‌లు మొగులయ్య,బండ్యప్ప, గ్రామపార్టీ అధ్యక్షులు యాదగిరి,హనుమాన్‌సింగ్, కృష్ణయ్య,నర్సిమనాయుడు,అంజయ్య,గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారిణి డా.మాధురి ,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్

కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుల్కచర్ల ఏప్రిల్ 3,ప్రభాతవార్త : కరోనా వైరస్ విజృంబించే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.మాధురి,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ హెచ్చరించారు.సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 16మంది అనుమానితులకు రాపిడ్ ఆంటిజైన్ పరీక్షలు నిర్వహించగా రాంపూర్ గ్రామానికి చెందిన ఒక్కరికి కరోనా సోకినట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజలు కరోనా నియమాలు పాటిస్తూ వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని వారు తెలిపారు.కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది,సిరాజ్,రఫి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి వెంకటాపూర్ గ్రామంలో : కుల్కచర్ల మండల పరిదిలోని అడవి వెంకటాపూర్ గ్రామంలో ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ పరిశీలించారు.అనంతరం స్థానిక గర్బిణి మహిళకు న్యూట్రిషన్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా గర్బిణులు డెలివరి అయ్యేదాక జాగ్రత్తలు పాటించాలని వారానికోసారి ఆరోగ్య కేంద్రానికి వచ్చి చెకప్ చేసుకోవాలని అవసరమైన మాత్రలు పొంది ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వండి

-సిఐటీయు నాయకులు బస్స చంద్రయ్య

.తహసీల్దార్ వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట్,ఏప్రిల్2,ప్రభాతవార్త ఃి

ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలంటూ సోమవారం నాడు బొంరాస్‌పేట్ తహసీల్దార్ శర్మిలకు సిఐటీయు బస్స చంద్రయ్య,కుల హక్కుల సంఘం నాయకులు కె చంద్రయ్య వినతి పత్రంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న రైతులకు వెంటనే పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలన్నారు.ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నవారికి వెంటనే పాసుపుస్తకాలు ఇవ్వలన్నారు.నిజమైన సాగుదారులను గుర్తించి గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరకుండా చూడాలని అన్నారు.గత ప్రజావాణిలో కూడా తహసీల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఇప్పటి వరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.భూ సమస్యలను పరిష్కరించనిచో ప్రజాసంఘాల అధ్వర్యంలో తహసీల్దార్ కార్యలయం ముందు ధర్నా కార్యక్రమం త్వరలోను నిర్వహిస్వామని తెలిపారు.ఈ కెఎన్‌పిఎస్ నాయకులు లక్ష్మయ్య,కోత్తూర్ గ్రామసర్పంచ్ మహేందర్,గుణశేఖర్,కిషన్‌నాయక్,రైతులు రమేష్‌బాబు,నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి : సర్పంచ్

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న సర్పంచ్,నాయకులు

కుల్కచర్ల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

కుల్కచర్ల గ్రామ అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి చేస్తున్నట్టు కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగడి బజార్ లోని కిందిగేరిలో గ్రామ పంచాయతి ఆద్వర్యంలో జనరల్ ఫండ్ 3లక్షల రూపాయలతో సిసి రోడ్డును నిర్మిస్తున్నట్టు తెలిపారు.కుల్కచర్ల గ్రామ పంచాయతి ఆద్వర్యంలో వివిద పార్టిల నాయకుల సహకారం,వార్డు మెంబర్ల కృషితో పలు అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగునంగా పలు పథకాల ద్వార ప్రజలకు లబ్ది చేకూర్చినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండురంగాచారి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,జనార్ధన్‌రెడ్డి,రజక సంఘం మండల అధ్యక్షుడు తిర్మలాపూర్ రామయ్య,ఎమ్ లక్ష్మయ్య,ఎమ్ భీమయ్య,గోపి,కృష్ణారెడ్డి, తిర్మలాపూర్ గోపాల్,బిచ్చన్న,బుక్క జావీద్,సి ఆంజనేయులు,సి గోపి, గణేష్,వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్,మహిళలు స్వేత,శ్రావణి పాల్గొన్నారు.

చౌడపూర్ మండలంలో పారంభమైన పదవ తరగతి పరీక్షలు

చౌడపూర్ ఏప్రిల్3,ప్రభాతవార్త :

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.మండలంలో చౌడపూర్,మరికల్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మండల కేంద్రం చౌడపూర్‌లో 113 మంది విద్యార్థులకు 113 మంది హాజరయ్యారు.మరికల్ ఉన్నత పాఠశాలలో 204 మంది హాజరవ్వాల్సి ఉండగా 203 మంది హాజరయ్యారు.ఒకరు గైర్హాజరు అయ్యారు.

సంగాయిపల్లిలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

-అతిథుల ముందే అంబేద్కర్ జీవిత చరిత్రతో నాటక ప్రదర్శన

-హాజరైన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ గోరెటీ వెంకన్న,పాల్ దివాకర్

అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నేత

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తలకొండపల్లి ఏప్రిల్3,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం రాత్రి ఘనంగా ఆవిష్కరించారు.పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర వ్యవస్థాపకులు గండిగళ్ల సుధాకర్ స్వగ్రామమైన సంగాయపల్లిలో బాధ్యత తీసుకుని ఏర్పాటు చేయడం పట్ల పలువురు హాజరై అభినందించారు.కార్యక్రమాన్ని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నేత పాల్ దివాకర్,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం అతిథులు అందరూ ముందు అంబేద్కర్ జీవిత చరిత్రతో కూడిన 2గంటలపాటు నాటకాన్ని ప్రదర్శించారు.నాటక ప్రదర్శన అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ....అంబేద్కర్ జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లుగా గ్రామీణ ప్రజలకు తెలియజేయడం శుభపరిణామని,ఎంతో బాధ్యత తీసుకొని సుధాకర్ చేయడం అభినందనీయమని కొనియాడారు.అంబేద్కర్ తన జీవిత ఈనాడు సుఖసంతోషాలను ఎరగకుండా ప్రతినిత్యం పేద ప్రజలు,భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించి జీవితాన్ని నాశనం చేసుకున్నాడని,అలాంటి వ్యకినత మహోన్నత వ్యక్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కొనియాడారు.

నాటకం పూర్తి అయ్యే వరకు చూసిన పలువురు నేతలు

తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణకు హాజరైన పలువురు జిల్లా,రాష్ట్ర స్థాయి నేతలు విగ్రహ ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన రెండు గంటల నాటక ప్రదర్శన చూసి కంటతడి పెట్టుకున్నారు.అనంతరం సహకరించిన వారందరినీ అభినందిస్తూ కొనియాడారు.అంతర్జాతీయ మానవ హక్కుల వేదిక కన్వీనర్ పాల్ దివాకర్,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,ఎమ్మెల్సీ గోరిటి వెంకన్న,జాతీయ దళిత నాయకులు జేబి రాజు,అంతర్జాతీయ వేదిక ప్రధాన కార్యదర్శి బిల్లా మిన,ఓబిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యులు ఆచారి,అంబేద్కర్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్,బహదూర్,పోలీస్ అకాడమీ ప్రొఫెసర్ రజిత,ఎల్‌హెచ్‌సిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నాయకులు జిల్లా నాయకులు ఎడమ సత్యం,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,జిల్లా దళిత నాయకులు కొమ్ము తిరుపతి, డేవిడ,దారుల శంకర,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రెహమాన్,కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్,రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహా, కాంగ్రెస్ నాయకులు గుజ్జుల మహేష్,బిఎస్పీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య,రామచంద్రయ్య,ఆనందం,ప్రవీణ్,బాలయ్య,బాలయ్య,స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి యాదయ్య,తిరుపతి, మోహన్,అయ్యగారు,రవీందర్ రెడ్డి, నాయకులు పబ్బ రామచంద్రయ్య,సంపత్,రాములు,వెంకటయ్య,ఆయా గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కోటి పది లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేత

శంషాబాద్ ఏప్రిల్3,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మీ,షాదీముబారాక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం శంషాబాద్ పట్టణంలోని బేగం ఇండియా గార్డెన్‌లో మున్సిపాలిటీకి చెందిన 55 మంది,మండలానికి చెందిన 53 మంది మొత్తం 109 లబ్ధిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,వైఎస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్‌లతో కలిసి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారాక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేవారు.డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....గత నాలుగు సంవత్సరాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రెండు వేల మందికి షాదీ ముబారాక్ ,కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేయడం జరిగిందని వివరించారు.ఒకే ఒక నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం ఎంతో గొప్ప విషయం అని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల అమలు ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లాభం చేకూరుతుందని వివరించారు.ఇలాంటి గొప్ప పథకం ద్వారా ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకుండా మారాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోడిగంటి చంద్రారెడ్డి,రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సునీత, సంజీవ,సర్పంచ్‌లు వట్టెల సతీష్ యాదవ్,దేవరకొండ రమేష్ యాదవ్, సునిగంటి సిద్దులు,చెక్కల చంద్రశేఖర్,రామ్ గోపాల్,దేవిక జగన్ గౌడ్, కౌన్సిలర్లు అజయ్ ,మేకల వెంకటేష్ ,జహంగీర్ ఖాన్,సునీత దాయనంద్, కుమార్,అమృత రెడ్డి,బద్రి నాయక్,ప్రవంతి శ్రీకాంత్ రెడ్డి,లావణ్య శ్రీనివాస్ గౌడ్,స్థానిక నాయకులు తోకల మురళీ యాదవ్,కొనమోల్ల శ్రీనివాస్,తాజ్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం : మంత్రి మల్లారెడ్డి

నాగారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి,మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,ఏప్రిల్3,ప్రభాతవార్తఃి

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని,అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 58,59 జిఓ పత్రాలను 84 అందించి,34 షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆందజేశారు.అనంతరం 8వ వార్డులో 10 లక్షలు గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 1 కోటి 30 లక్షల రూపాయల నిధులు కేటాయించి శంకస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ తెలంగాణ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని,ప్రత్యక్షంగా ప్రజలకు లబ్ది చేకూరేలా పథకాలు రూపొందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్,కేసీఆర్ కిట్,ఆడపిల్ల పుడితే 13 వేల రూపాయల ఆర్థిక చేయూత,ఇలా ఎన్నో పథకాలు హమీల్లో లేకున్నా అమలు చేశారన్నారు.వృద్దాప్య ఫించన్లు,ఆసరా ఫించన్లు,ఒంటరి మహిళకు ఫించన్లు,మహిళా గ్రూపులకు లోన్లు,స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు ఆర్థిక చేయూత అందించామన్నారు.ఎన్నికల హమీలో ఇచ్చినవే కాకుండా ప్రజలకు అవసరమైన అన్ని పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్‌లు కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి,గూడూరు సబిత అంజనేయులుగౌడ్,కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,మున్సిపల్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కో ఆప్షన్ మెంబర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అన్నారంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జడో కార్యక్రమం

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త

టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఎండీ.యూసుఫ్,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,ప్రదీప్‌రెడ్డి,సర్పంచ్ బాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతు కాంగ్రేస్ ప్రభుత్వ హయంలోనే సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి జరిగింది తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు.హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కాంగ్రేస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కే ంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని ఆరోపించారు.గత ఎన్నికలకు ముందు అనేక ఉచిత హమీలతో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు.దళితులకు మూడు ఎకరాల భూమి,నిరుద్యోగ బృతి,డబుల్‌బెడ్ రూం ఇళ్ళ పథకం,రైతులకు రుణ మాఫీ ఎక్కడా అమలు కావడం లేదన్నారు.మరోపక్క ప్రాజెక్టుల పేరుతో కమీషన్‌లు దండుకుంటు నిత్యవసర ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటు సామాన్య మద్య తరగతి ప్రజలు అల్లాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు.టీఎస్‌పీఎస్ పరీక్షల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ద్వజమెత్తారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే వరంగల్ డిక్లరేషన్ అమలుతో పాటు ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,రూ.500లకే గ్యాస్ సిలెండర్‌లు తదితర పథకాలను అమలు చేస్తామన్నారు.కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి,నాయకులు అంబయ్యగౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, దాము,సోమశేఖర్,రాము,ఆసీఫ్‌ఖాన్,తార్యానాయక్,యాదిరెడ్డి,భీమయ్య,ప్రదీప్‌రెండ్డి,బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 5 ఫిర్యాదులు

తహసీల్దార్ భువనేశ్వర్

ధారుర్ ఏప్రిల్3,ప్రభాతవార్త : ధారుర్ మండల తహసీల్దార్ కార్యాలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల నుండి ఐదు ఫిర్యాదు అందినట్లు తహసీల్దార్ భువనేశ్వర్ తెలిపారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న తహసీల్దార్ భువనేశ్వర్

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయాలి

కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను చూపిస్తున్న రైతులు

యాచారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గౌరవ పాపయ్య, కొంగల వెంకటయ్య రైతుల పొలాల్లో ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేసి ప్రమాదాలకు గురి కాకుండా కాపాడాలని సదరు రైతులు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవిస్తున్నారు. గతంలో కొంగళ్ల గణేష్ అనే రైతుకు చెందిన రెండు పాడి గేదెలు కిందకు వేలాడిన విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురై మృతి చెందాయని, సదరు భాదిత రైతుకు నేటికీ నష్టపరిహారం అందలేదన్నారు. సమస్యను సరిచేయాలని ట్రాన్స్‌కో ఏఈకు ఎన్ని మార్లు విన్నవించినా స్పందించడం లేదన్నారు. తక్షణమే ట్రాన్స్‌కో అధికారులు కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని, భాదిత రైతు కొంగళ్ల గణేష్‌కు నష్టపరిహారం అందించాలని కోరుతూ సోమవారం గ్రామ ఉపసర్పంచ్ కావలి జగన్, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రైతులు కొంగల గణేష్, కర్రె పర్వతాలు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగల యాదగిరిలు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించారు.

పది పరీక్షా కేంద్రంలో సీసీ కెమోరా చోరీ

పరీక్షా కేంద్రంలో గల డబ్బాలోని సీసీ కెమోరాను ఎత్తుకెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

కొడంగల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త

కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పది పరీక్షా కేంద్రంలో సీసీ కెమోరా చోరీకి గురైంది.సంఘటనకు సంభందించి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ ఉశప్ప కథనం మేరకు..పది పరీక్షా కేంద్రాల నిర్వహణలో భాగంగా పకడ్బందీ నిర్వహించేందుకు గాను జిల్లా కలెక్టర్ సీసీ కెమోరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.అందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమోరాను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గదిలోపలికి జోరబడి ఇనుపడబ్బాలో ఉంచిన సీసీ కెమోరాను ఎత్తుకెళ్ళారని తెలిపారు.సంఘటనపై పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.కాగా పది పరీక్షల్లో భాగంగా కొడంగల్ మండల కేంద్రంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఒ రాంరెడ్డి తెలిపారు.ఇందుకుగాను మొదటి రోజు సోమవారం 4 పరీక్షా కేంద్రాల్లో 881 మంది విద్యార్థులకు గాను 875 మంది హజరుకాగా 6 గురు విద్యార్థులు గౌర్హాజరైనట్లు తెలిపారు.

తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి

-తట్టిపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి,లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న పి.లక్ష్మారెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సహకార సంఘ అభివృద్ధి సాధ్యమని తట్టిపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి. లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం తట్టిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహ జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సొసైటి ద్వారా వ్యవసాయానికి సంబంధించిన రుణాలను మాత్రమే ఇస్తామని అన్నారు. ఎకరాకు రూ. 50 వేలు, ఎన్ని ఎకరాలు ఉన్న రూ. 2 లక్షల వరకే పంట రుణాలు ఇస్తామని, అంత కంటే ఎక్కువగా కావలసిన వారు మార్టిగేజ్ చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా తట్టిపల్లిలో సొసైటి ద్వారా గోదాము నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులను సొసైటి ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిరు వ్యాపారులు సొసైటి ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని అన్నారు. సహకార సంఘం సభ్యులు సహకరిస్తేనే సొసైటి లాభాల బాటలో కొనసాగేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సి.అంజయ్య, పాలకవర్గ సభ్యులు బి.బస్వరాజ్, యు.మల్లేశం, జె.హన్మంతు, బి.రహీం, సి.దిగంబర్,ఎ. శ్రీదేవి, కె.సుక్కమ్మ,యంపిటిసి శంకర్, మాజీ చైర్మెన్ నారాయన్‌గౌడ్, మాజీ వైస్ యంపిపి.లక్ష్మన్, మాజీ డైరెక్టర్ ప్రభు, సీఈఒ రాజమౌళి, సొసైటి సిబ్బంది జగదీశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సిసి క్లస్టర్ భవనం ప్రారంభం చేసిన సర్పంచ్

బషీరాబాద్,ఏప్రిల్ 03,ప్రభాతవార్త:

చాలా కాలంగా నిరుపయోగంలో ఉన్న డ్వాక్రా భవనంను సిసి క్లస్టర్ భవనంగా బషీరాబాద్ సర్పంచ్ పూడూరు ప్రియాంక సోమవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘల సమావేశాలకు ఈ భవనం ప్రారంభం చేయటం జరిగిందన్నారు.ప్రతినెల డ్వాక్రా సంఘుల మహిళలు తప్పకుండా సమావేశాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో ఎపి ఎం పద్మారావు,సిసి సేవ్యా,రాములు, బిమ్యనాయక్, కృష్ణయ్య, నర్సమ్మ, సులానా,సరళ,శ్రీనిధి మేనేజర్,వివోలు,బివోలు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీ పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బొంరాస్‌పేట్,ఏప్రిల్2,ప్రభాతవార్త ఃి

పార్వతీ పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామసమీపంలో పరమేశ్వరుని గుట్టపై సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ నెల 2వ తేది నుండి 4వ తేదివరకు ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామసర్పంచ్ హన్మంతు తెలిపారు.రెండవ రోజు ఉదయం6గంటలకు సుప్రభాతం,8గంటలకు అభిషేకం, హోమం అనంతరం పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణంను నిర్వహించడం జరిగిందని భక్తులకు తీర్థప్రసాదలు,ఆన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని అయన తెలిపారు.మూడవ రోజు మంగళవారం ఉదయం 6గంటలకు సుప్రభాతం,అభిషేకం 9గంటలకు వీడ్కోలు సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతయ్య,వివిధ గ్రామల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గోనడం జరిగింది.

తెలంగాణ బ